ఇక పల్లెల్లో ప్రత్యేక పాలన


మద్నూర్‌లో స్పెషల్ ఆఫీసర్ బండి విజయ్‌కు స్వాగతం పలుకుతున్న సిబ్బంది


పిట్లం జీపీ ప్రత్యేకాధికారి ఎంపీడీవో వెంకటేశ్వర్లుకు నియామక పత్రమిస్తూ..

- బాధ్యతలు చేపట్టిన అధికారులు
- స్వాగతం పలికిన సిబ్బంది

మద్నూర్(జుక్కల్) : మద్నూర్, డోంగ్లీ మండలాల్లోని జీపీలకు ప్రత్యేకాధికారులుగా మండలంలోని ఆయా శాఖలకు చెందిన అధికారులు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మద్నూర్, డోంగ్లీ మండలాల్లోని జీపీలకు ప్రత్యేకాధికారులు రాగా సిబ్బంది స్వాగతం పలికారు. మద్నూర్ మేజర్ జీపీకి ప్రత్యేకాధికారిగా పశువైద్యుడు బండి విజయ్, మేనూర్ జీపీకి ఎంపీడీవో రవీశ్వర్‌గౌడ్‌లు చార్జ్ తీసుకున్నారు.

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : నాగిరెడ్డిపేట మండలంలోని 25 జీపీలకు వివిధశాఖలకు చెందిన అధికారులు ప్రత్యేకాధికారులుగా బాధ్యతలు చేపట్టారు.

లింగంపేట(ఎల్లారెడ్డి): ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ లింగంపేట మండలంలోని 41 గ్రామ పంచాయితీలకు గురువారం ప్రత్యేక అధికారులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పలువురు ప్రత్యేకాధికారులుగా బాధ్యతులు స్వీకరించారు.

పిట్లం(జుక్కల్): మండల కేంద్రంమైన పిట్లం జీపీకి ఎంపీడీవో వెంకటేశ్వర్లు గురువారం బాధ్యతలు చేపట్టారు. మండల పంచాయతీ అధికారి బ్రహ్మం రాంపూర్ జీపీకి ప్రత్యేక అధికారిగా వెళ్లారు. 22 జీపీల్లో ప్రత్యేకాధికారులు కొలువుదీరారు.

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండలంలోని 24 గ్రామ పంచాయతీలకు ప్రత్యేకాధికారులను నియమించినట్లు ఎంపీడీవో కొండ లక్ష్మి ప్రకటనలో తెలిపారు.


గోపాల్‌పేట జీపీలో..

అధికారులకు నియామక పత్రాలను అందజేశారు.

బిచ్కుంద(జుక్కల్) : మండలంలో ప్రత్యేక అధికారులు బాధ్యతలు తీసుకున్నారని ఎంపీడీవో ఆనంద్ తెలిపారు. మండలంలో 27 గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారులు బాధ్యతలు తీసుకున్నారు. ఏవైనా సమస్యలుంటే ఆయా జీపీల ప్రత్యేకాధికారులకు తెలియజేయాలని ఎంపీడీవో కోరారు.

నిజాంసాగర్(జుక్కల్): మండలంలోని 27 జీపీల్లో ప్రత్యేకాధికారులు బాధ్యతలు స్వీకరించారు. అచ్చంపేటకు నాగేశ్వర్ ఎంపీడీవో,ఆరేపల్లికి సాయులు ఐకేపీసీసీ, బంజపల్లికి బిక్షపతి తహశీల్దార్,బ్రహ్మణపల్లికి ఆంజయ్య గిర్దావర్ ఇలా మొత్తంగా 27మంది అధికారులు బాధ్యతలు చేపట్టారు.

భిక్కనూరు : జీపీల్లో కొత్తగా ప్రత్యేకాధికారులు బాధ్యతలు తీసుకున్నారు. ఈ మేరకు భిక్కనూరు గ్రామపంచాయతీ ప్రత్యేకాధికారిగా నియమితులైన ఎంపీడీవో అనంత్‌రావును భిక్కనూరు సర్పంచ్ తున్కి వేణు ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు సన్మానించారు. మండలం


అయిలాపూర్‌లో..

లోని 18 గ్రామాలకు ప్రత్యేకాధికారులను నియమించారు.

దోమకొండ : దోమకొండ ప్రత్యేకాధికారిగా ఎంపీడీవో చిన్నారెడ్డి, అంబారిపేటకు ఏవో పవన్‌కుమార్, అంచనూరుకు మిషన్ భగీరథ ఏఈ మీన, చింతమాన్‌పల్లికి డిప్యూటి తహశీల్దార్ రేఖ, గొట్టిముక్కులకు పంచాయితీ రాజ్ ఏఈ సురేందర్‌రెడ్డి, లింగుపల్లికి ఇరిగేషన్ ఏఈ బాలకృష్ణ, సంఘమేశ్వర్‌కు ఏంపీవో తిరుపతిరెడ్డి, షేర్‌బీబీపేటకు తహశీల్దార్ మాణిక్‌రావ్, సీతరాంపల్లికి మండల పరిషత్ సూపరింటెంట్ యుగేందర్‌లను నియమించగా వారు బాధ్యతలను చేపట్టారు.

కామారెడ్డి అర్బన్ : కామారెడ్డి మండలంలోని వివిధ గ్రామాలకు ప్రత్యేక అధికారులను నియమించినట్టు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్.శంకర్ తెలిపారు. మండలంలోని గర్గుల్‌కు పిఆర్ఎఈ కే.ఆదిత్యరెడ్డి, గూడెంకు ఎఈవో బాలకిషన్, ఇలా అన్ని గ్రామాలకు ప్రత్యేకాధికారులు నియామకమయ్యారన్నారు.


గున్కుల్ జీపీలో ఎంపీవో అబ్బాగౌడ్..


భిక్కనూరు జీపీ స్పెషలాఫీసర్‌గా ఎంపీడీవో..


దోమకొండ జీపీకి ప్రత్యేకాధికారిగా ఎంపీడీవో..

జీపీ పాలకవర్గాలకు సన్మానం


పిట్లం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్, సిబ్బందికి సన్మానం


చిన్నమల్లారెడ్డిలో..


గర్గుల్ జీపీలో..

సర్పంచ్‌ల పదవీకాలం ముగియదంతో ఆయా నియోజకవర్గాల్లో గురువారం అధికారులు నాయకులు సర్పంచ్‌లను, జీపీ సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఇన్నేళ్ల గ్రామాల్లో వారు చేసిన అభివృద్ధిని, సేవలను కొనియాడారు. – సాక్షి నెట్‌వర్క్


సదాశివనగర్ మండల పరిషత్ కార్యాలయం వద్ద సర్పంచ్‌లను సన్మానిస్తున్న నాయకులు


అన్నాసాగర్ జీపీలో..


జుక్కల్ మండల పరిషత్ కార్యాలయం వద్ద..


సర్వ గ్రామంలో..


బిచ్కుందలోని వాజీద్‌నగర్‌లో..


నస్రుల్లాబాద్ సర్పంచ్‌ను సన్మానిస్తున్న నాయకులు


భిక్కనూరు సర్పంచ్ తున్కి వేణుకు సన్మానం


నాగిరెడ్డి పేటలోని పల్లెబోగుడతండాలో..


జంగంపల్లి సర్పంచ్ నర్సింలు యాదవ్‌ను..

పోలీసు అధికారులకు..




సదాశివనగర్, బాన్సువాడ రూరల్ సీఐలను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : సదాశివనగర్ సర్కిల్‌లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐ సంతోష్‌కుమార్‌ను గురువారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ మండలాధ్యక్షుడు, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు లింగాగౌడ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మద్దెల బాగయ్యలు సన్మానించారు. సదాశివనగర్, గాంధారి, తాడ్వాయి మండలాల ప్రజలకు ఉత్తమ సేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాంధారి మండల నాయకుడు పరమేశ్వర్, ఎస్సీ విభాగం మండల అధ్యక్షుడు కవీన్, ప్రధాన కార్యదర్శి జగ్గబాల్‌రాజు, పట్టణ అధ్యక్షుడు చిందం రాజన్న, భూపెల్లి గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడ : బాన్సువాడ రూరల్ సీఐగా గురువారం బాధ్యతలు చేపట్టిన సత్యనారాయణగౌడ్‌ను బీర్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్మానించారు. రూరల్ సీఐగా బదిలీ అయిన మురళి స్థానంలో కొత్తగా వచ్చిన సత్యనారాయణ గౌడ్‌ను సన్మానించారు. సీఐని సన్మానించిన వారిలో బీర్కూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బోయిని శంకర్, కమలాకర్‌రెడ్డి, కాంత్‌రెడ్డి, ఇక్బాల్, గంగాధర్, శ్రీనివాస్ తదితరులున్నారు.

బీబీపేట : వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని బీబీపేట ఎస్సై అనిల్ పేర్కొన్నారు. జనవరిలో ధృవపత్రాలు లేని 322 వాహనాలకు, హెల్మెట్ లేని 520 వాహనాలకు, సరైన నంబర్ ప్లేట్ లేని 63 వాహనాలకు చలానాలు విధించామన్నారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడిపిన 24 మందిని కోర్టుకు పంపామన్నారు. బహిరంగంగా మద్య సేవించిన 29 మందిపై ఐపీసీ 510 ప్రకారం కేసు నమోదు చేసి కోర్టుకి పంపించామన్నారు.

అభివృద్ధి చేస్తే అవినీతి అంటారా..?


మాట్లాడుతున్న ఎంపీపీ నర్సింగ్‌రావు

మాచారెడ్డి : ఆలయాలను అభివృద్ధి చేస్తే అవినీతికి పాల్పడుతున్నానని అంటున్నారని మాచారెడ్డి ఎంపీపీ లోయపల్లి నర్సింగరావు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని గజ్యానాయక్ తండా చౌరస్తాలోని శ్రీ వీర హన్మాన్, వేంకటేశ్వర ఆలయ ప్రాంగణంలో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ గదుల వ్యవహారంలో ఎంపీపీ అవినీతికి పాల్పడ్డారని ఇటీవల కాంగ్రెస్ పార్టీ నేతలు ఆరోపించారు. ఈ మేరకు గురువారం ఆయన స్పందిస్తూ ఆలయ గదుల కేటాయింపు తీర్మానంపై పాలక వర్గంతో సర్పంచులు సంతకాలు చేశారన్నారు. కల్యాణ మండపంతో గదుల నిర్మాణం కోసం తాను సొంతంగా రూ.8.80 లక్షలు ఇచ్చినట్లు వివరించారు. తాను ఆలయ ఆస్తులు కాజేసే వాడినైతే చుక్కాపూర్ నర్సింహాస్వామి ఆలయానికి రూ.10 లక్షలు, ఎల్లంపేట, గజ్యా నాయక్ తండాలో జగదాంబ మాత ఆలయాలకు విరాళాలు ఎందుకిస్తానన్నారు. చౌరస్తాను ఇన్నేళ్లు ఎందుకు అభివృద్ధి చేయలేదని ప్రశ్నించారు.

షబ్బీర్‌అలీకి ఘన సన్మానం



భిక్కనూరు : ప్రభుత్వ సలహాదారుడిగా నియమితులైన తర్వాత షబ్బీర్ ఆలీ తొలిసారిగా కామారెడ్డి జిల్లాకు వస్తున్న సందర్భంగా కాంగ్రెస్ నేతలు కార్య కర్తలు గురువారం ఘన స్వాగతం పలికారు. కార్య క్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్‌రావు, రాష్ట్ర కార్యదర్శి ఇంద్రకరన్‌రెడ్డి, ఎంపీపీ గాలిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్యాల సుదర్శన్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీంరెడ్డి, నేతలు పసుల చింటు, ప్రవీన్, నర్సింలు, సాజీద్, జేపి, వెంకటిగౌడ్. గజ్జె సురేష్, లింబాద్రి, దయాకర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, మైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీచర్ల సేవలు మరువలేనివి


వంద్రికల్‌లో టీచర్‌ను సన్మానిస్తున్న ఎంఈవో

గాంధారి(ఎల్లారెడ్డి) : బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడిని గురువారం సన్మానించినట్లు ఎంఈవో సేవ్యులా తెలిపారు. మండలంలో వంద్రికల్ ప్రాథమిక పాఠశాలలో పదేళ్లుగా విధులు నిర్వహించిన ఉపాధ్యాయుడు ఉప్పు వెంకటి ఇటీవలే బదిలీ అయ్యారని తెలిపారు. గ్రామంలో మంచి పేరు తెచ్చుకున్న ఉపాధ్యాయుడిని సన్మానించినట్లు తెలిపారు.


మాందాపూర్‌లో..

బీబీపేట : రాష్ట్రస్థాయి మ్యాథ్స్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్‌లో మండలంలోని మాందాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి సాయిక్రిష్, గణిత టీచర్లు విజయానంద్, రామారావు, ప్రవీణ్‌లు ద్వితీయస్థాయి స్థానాన్ని సాధించడంతో గురువారం తోటి ఉపాధ్యాయ బృందం వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొంది.

అవినీతిని అంతం చేయాలి


మాట్లాడుతున్న ఫారెస్ట్ రేంజ్ అధికారి రమేశ్

కామారెడ్డి అర్బన్ : సమాచార హక్కు చట్టం ద్వారా సమాజంలో జవాబుదారీతనం పెంచాలని, అవినీతిని అంతం చేయాలని కామారెడ్డి ఫారెస్ట్ రేంజ్ అధికారి వి రమేశ్ అన్నారు. గురువారం సమాచార హక్కు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా గ్రంథాలయంలో అవగాహన సమావేశం నిర్వహించగా ముఖ్యఅతిథిగా రేంజ్ అధికారి రమేశ్ పాల్గొని మాట్లాడారు. ఆర్‌టీఐ కార్యకర్తలకు అభినందన పత్రాలు అందజేశారు. సమావేశంలో ఆర్‌టీఐ రాష్ట్ర డైరెక్టర్ ఎంఏ సలీం, ప్రతినిధులు డాక్టర్ పుట్ట మల్లికార్జున్, న్యాయవాది క్యాతం సిద్ధి రాములు, పి.నర్సయ్య, ఎస్.ప్రదీప్‌కుమార్, గంగయ్య, లింగం, జిల్లా గ్రంథాలయ కార్యదర్శి బుగ్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమాచారం..

నేడు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

భిక్కనూరు : మండల కేంద్రంలోని రైతువేదికలో ఈనెల 2న శుక్రవారం 22 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ శివప్రసాద్ తెలిపారు. ఎమ్మెల్యే కేటీఆర్ హాజరవుతారన్నారు.

నేడు ఫిజియోథెరపీ శిబిరం

బాన్సువాడ రూరల్ : మండల కేంద్రలోని భవిత సెంటర్‌లో శుక్రవారం శారీరక వికలాంగులైన విద్యార్థులకు ఫిజియోథెరపీ శిబిరం నిర్వహించనున్నట్లు సెంటర్ ఇన్‌చార్జి ఉపాధ్యాయుడు వసంత్ తెలిపారు. విద్యార్థి ఆధార్‌కార్డుతో పాటు తల్లిలేదా తండ్రితో కలిసి ఉన్న బ్యాంకు అకౌంట్ జిరాక్సులు వెంట తీసుకుని రావాలన్నారు.

4న నెమ్లికి పాదయాత్ర

మద్నూర్(జుక్కల్) : మద్నూర్ నుంచి నెమ్లి సాయి బాబా ఆలయానికి ఈనెల 4న ఆదివారం పాదయాత్ర ఉన్నట్లు మద్నూర్ సాయిబాబా ఆలయ కమిటీ అధ్యక్షుడు బోశివార్ ప్రకాశ్ పేర్కొన్నారు. ప్రతి ఏడాది ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. పాదయాత్ర చేయాలనుకునే భక్తులు ఉదయమే ఆలయానికి చేరుకోవాలన్నారు.

అవినీతి రహిత పాలనే లక్ష్యం


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న షబ్బీర్ అలీ

కామారెడ్డి టౌన్ : అవినీతిరహిత పారదర్శకమైన పాలన అందించడమే ప్రభుత్వ ధ్యేయమని, ఇందుకు అధికారులు పూర్తిగా సహకరించాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ శాఖల ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ కోరారు. ప్రభుత్వ సలహాదారుగా పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం గురువారం జిల్లా అధికారులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. అధికారుల సంక్షేమ సంఘం ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆయన ఆవిష్కరించారు. జిల్లా అధికారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజారామ్, ఆర్డీవో శ్రీనివాస్ రెడ్డి, జెడ్పి సీఈఓ సాయ గౌడ్, జిల్లా అధికారులు, దయానంద్, సతీష్ యాదవ్, మురళి, శ్రీనివాస్, లాలు నాయక్, వరదా రెడ్డి, సింహ రావు, సురేందర్ కుమార్, భాగ్యలక్ష్మి, శాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

విద్యార్థులకు రక్త పరీక్షలు



కామారెడ్డి రూరల్ : కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి బాలుర ఉన్నత పాఠశాలలో అనీమియా ముక్త్ భారత్‌లో భాగంగా గురువారం 8 నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు రక్త పరీక్ష నిర్వహించారు. రాష్ట్రీయ బాల్ స్వస్థీయ కార్యక్రమం కింద దేవునిపల్లి పీహెచ్‌సీ పరిధిలోని డాక్టర్లు సంతోష్ కుమార్, మమత,ఏఎన్ఎం ఉమ విద్యార్థులను పరిశీలించి మందులు అందజేశారు.కార్యక్రమంలో హెచ్ఎంసాయిరెడ్డి,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ బకాయిల వసూళ్లకు స్పెషల్‌డ్రైవ్



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : విద్యుత్ బకాయిల వసూళ్ల కోసం గ్రామాల్లో స్పెషల్‌డ్రైవ్ చేపడుతున్నామని ఎల్లారెడ్డి ట్రాన్స్‌కో డీఈఈ గణేశ్ తెలిపారు. నాగిరెడ్డిపేట మండలంలోని గోపాల్‌పేటలో విద్యుత్ బకాయిల వసూళ్ల కోసం చేపట్టిన స్పెషల్‌డ్రైవ్‌ను గురువారం ఆయన తనిఖీ చేశారు. నాగిరెడ్డిపేట మండలంలో రూ. కోటి 60 లక్షల విద్యుత్ బకాయిలున్నాయన్నారు. ట్రాన్స్‌కో ఏఈ మనోరంజన్, లైన్‌ఇన్స్‌పెక్టర్ సురేందర్, లైన్‌మెన్ శశికాంత్‌రెడ్డి ఉన్నారు.

5,6 తేదీల్లో కల్చరల్ ఫెస్ట్



సదాశివనగర్(ఎల్లారెడ్డి): మండలంలోని మర్కల్ స్టేజీ వద్ద మహిళా డిగ్రీ గురుకుల కళాశాలలో ఈనెల 5, 6వ తేదీల్లో రాష్ట్రస్థాయి వైబ్రేషన్స్ ప్రోగ్రాం(కల్చరల్ ఫెస్ట్) కార్యక్రమాన్ని సక్సెస్ చేయాలని ప్రిన్సిపాల్ రాధిక పేర్కొన్నారు. గురువారం కళాశాలలో మాట్లాడారు. కార్యక్రమానికి సంబంధించిన అంశాలు, సూచనలు తెలియజేశారు. వివిధ రకాల సాంస్కృతిక పోటీలలో ఉండే నియమ నిబంధనలను వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

బీకేఎస్ సభ్యత్వ నమోదు



సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంతో పాటు అడ్లూర్‌ఎల్లారెడ్డి, కుప్రియాల్ తదితర గ్రామాలో గురువారం భారతీయ కిసాన్ సంఘ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు లొంక వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బాధ్యులు కొప్పుల నర్సారెడ్డి పాల్గొన్నారు.

నియామకం



ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి మండల బీజేపీ కార్యదర్శిగా నరేశ్‌ను నియమిస్తున్నట్లు బీజేపీ నాయకులు గురువారం తెలిపారు.యువమోర్చా మండల అధ్యక్షుడిగా ఉన్న నరేష్‌కు బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిగా నియమిస్తున్నట్లు మండల బీజేపీ అధ్యక్షులు ఎస్ఎన్‌రెడ్డి తెలిపారు.

ప్రమాదాల నివారణకు కృషి చేయాలి



ఎల్లారెడ్డి : రాత్రి వేళ ప్రమాదాల నివారణకు వాహనాలకు రేడియం స్టిక్కర్లు అతికించాలని ఏఎంవీఐ విక్రమ్ అన్నారు. గురువారం ఎల్లారెడ్డిలో రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు వారి వాహనాలకు రేడియం స్టిక్కర్లను అతికించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్టీఏ సిబ్బంది రఫీక్, మోహన్ తదితరులున్నారు.

సంక్షిప్తం

బాధిత కుటుంబానికి పరామర్శ

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండలంలోని నందివాడలో గురువారం బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ పరామర్శించారు. గ్రామానికి చెందిన ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు బక్కరాజు తండ్రి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, నాయకులు శివాజీరావు, రాజాగౌడ్ తదితరులున్నారు.

సదాశివనగర్‌లోని లింగంపల్లిలో..

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండలంలోని లింగంపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ గుండెల్లి సాయిలు తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ హాజరై సర్పంచ్‌ను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కమిలి నర్సింలు, మాజీ జడ్పీటీసీ రాజేశ్వర్ రావు, మండల రైతుబంధు అధ్యక్షుడు భూంరెడ్డి, విండో చైర్మన్ సదాశివరెడ్డి, సదాశివనగర్ సర్పంచ్ బద్దం శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ వంకాయల రవి తదితరులు పాల్గొన్నారు.

గాంధారిలోని రాంలక్ష్మణ్‌పల్లిలో..

గాంధారి(ఎల్లారెడ్డి) : మండలంలోని రాంలక్ష్మణ్‌పల్లి గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సిద్ధు తల్లి ఇటీవలే మరణించగా ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ గురువారం గ్రామాన్ని సందర్శించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.మాజీ జెడ్పీటీసీ సభ్యుడు తానాజీరావు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వజీర్ శివాజీరావు ఉన్నారు.

సాయిబాబా ఆలయంలో అన్నదానం

మద్నూర్(జుక్కల్) : మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో గురువారం భక్తులకు అన్నదానం నిర్వహించారు. అర్చకులు ఆలయంలో పూజలు, హారతులు నిర్వహించారు.

అంగన్‌వాడీ కేంద్రానికి ఫ్యాన్ వితరణ

రాజంపేట : ఎస్ఆర్ఐ బల్ల ఆంజనేయులు బర్త్‌డే సందర్భంగా రాజంపేట మండల కేంద్రానికి చెందిన పిట్ల సింహం, పందుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం–1కి ఫ్యాన్, పిల్లలకు పలకలు, పండ్లు అందజేశారు.

పెద్దకొడప్‌గల్‌లో పరీక్ష కేంద్రం

పెద్దకొడప్‌గల్(జుక్కల్) : పెద్దకొడప్‌గల్‌లోనే పరీక్ష కేంద్రం ఉంటుందని పరీక్ష నిర్వహణ చీఫ్ సూపరింటెండెంట్ మీనాక్షి తెలిపారు. సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ సీవో ఈ కళాశాలలో ప్రవేశానికి ఈనెల 4న నిర్వహించే పరీక్ష కేంద్రాన్ని పెద్దకొడప్‌గల్‌లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హాల్ టికెట్లలో మాత్రం చిన్నతక్కడ్‌పల్లి అని ఉంటుందన్నారు.

బోరు పనులు ప్రారంభం

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలో గురువారం ఎంపీ నిధులతో బోరు పనులను ప్రారంభించినట్లు సర్పంచ్ బద్దం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని గోసంగి కాలనీ, పాత పోస్టాఫీస్ వద్ద బోరు పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. మాజీ ఎంపీపీ బంజ విజయ శివకుమార్, ఉప సర్పంచ్ వంకాయల రవి, మాజీ ఉప సర్పంచ్ దాకయ్య, వార్డు సభ్యులు సంతోష్‌రెడ్డి, సాయిలు తదితరులున్నారు.

మహిళా సంఘ భవనం..

కామారెడ్డి రూరల్ : మండలంలోని గర్గుల్‌లో మాజీ సర్పంచ్ చింతల రవితేజగౌడ్ గురువారం గ్రామ మహిళ సంఘ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భవనంలోని కుర్చీలకు రూ. 10 వేల కుర్చీలు, రూ.5 వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళ సంఘం ప్రతినిధులు, సీసీ అంజాగౌడ్, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

విద్యార్థులకు రక్త పరీక్షలు



కామారెడ్డి రూరల్ : కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి బాలుర ఉన్నత పాఠశాలలో అనీమియా ముక్త్ భారత్‌లో భాగంగా గురువారం 8 నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు రక్త పరీక్ష నిర్వహించారు. రాష్ట్రీయ బాల్ స్వస్థీయ కార్యక్రమం కింద దేవునిపల్లి పీహెచ్‌సీ పరిధిలోని డాక్టర్లు సంతోష్ కుమార్, మమత,ఏఎన్ఎం ఉమ విద్యార్థులను పరిశీలించి మందులు అందజేశారు.కార్యక్రమంలో హెచ్ఎంసాయిరెడ్డి,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ బకాయిల వసూళ్లకు స్పెషల్‌డ్రైవ్



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : విద్యుత్ బకాయిల వసూళ్ల కోసం గ్రామాల్లో స్పెషల్‌డ్రైవ్ చేపడుతున్నామని ఎల్లారెడ్డి ట్రాన్స్‌కో డీఈఈ గణేశ్ తెలిపారు. నాగిరెడ్డిపేట మండలంలోని గోపాల్‌పేటలో విద్యుత్ బకాయిల వసూళ్ల కోసం చేపట్టిన స్పెషల్‌డ్రైవ్‌ను గురువారం ఆయన తనిఖీ చేశారు. నాగిరెడ్డిపేట మండలంలో రూ. కోటి 60 లక్షల విద్యుత్ బకాయిలున్నాయన్నారు. ట్రాన్స్‌కో ఏఈ మనోరంజన్, లైన్‌ఇన్‌స్పెక్టర్ సురేందర్, లైన్‌మెన్ శశికాంత్‌రెడ్డి ఉన్నారు.

5,6 తేదీల్లో కల్చరల్ ఫెస్ట్



సదాశివనగర్(ఎల్లారెడ్డి): మండలంలోని మర్కల్ స్టేజ్ వద్ద మహిళా డిగ్రీ గురుకుల కళాశాలలో ఈనెల 5, 6వ తేదీల్లో రాష్ట్రస్థాయి వైబ్రేషన్స్ ప్రోగ్రాం(కల్చరల్ ఫెస్ట్) కార్యక్రమాన్ని సక్సెస్ చేయాలని ప్రిన్సిపాల్ రాధిక పేర్కొన్నారు. గురువారం కళాశాలలో మాట్లాడారు. కార్యక్రమానికి సంబంధించిన అంశాలు, సూచనలు తెలియజేశారు. వివిధ రకాల సాంస్కృతిక పోటీలలో ఉండే నియమ నిబంధనలను వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

బీకేఎస్ సభ్యత్వ నమోదు



సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంతో పాటు అడ్లూర్‌ఎల్లారెడ్డి, కుప్రియాల్ తదితర గ్రామాల్లో గురువారం భారతీయ కిసాన్ సంఘ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు లొంక వెంకట్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బాధ్యులు కొప్పుల నర్సారెడ్డి పాల్గొన్నారు.

నియామకం



ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి మండల బీజేపీ కార్యదర్శిగా నరేశ్‌ను నియమిస్తున్నట్లు బీజేపీ నాయకులు గురువారం తెలిపారు.యువమోర్చా మండల అధ్యక్షుడిగా ఉన్న నరేష్‌కు బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిగా నియమిస్తున్నట్లు మండల బీజేపీ అధ్యక్షులు ఎస్ఎన్‌రెడ్డి తెలిపారు.

ప్రమాదాల నివారణకు కృషి చేయాలి



ఎల్లారెడ్డి : రాత్రి వేళ ప్రమాదాల నివారణకు వాహనాలకు రేడియం స్టిక్కర్లు అతికించాలని ఏఎంవీఐ విక్రమ్ అన్నారు. గురువారం ఎల్లారెడ్డిలో రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు వారి వాహనాలకు రేడియం స్టిక్కర్లను అతికించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్టీఏ సిబ్బంది రఫీక్, మోహన్ తదితరులున్నారు.

ఇక పల్లెల్లో ప్రత్యేక పాలన



మద్నూర్‌లో స్పెషల్ ఆఫీసర్ బండి విజయ్‌కు స్వాగతం పలుకుతున్న సిబ్బంది



పిట్లం జీపీ ప్రత్యేకాధికారి ఎంపీడీవో వెంకటేశ్వర్లుకు నియామక పత్రమిస్తూ..

- బాధ్యతలు చేపట్టిన అధికారులు
- స్వాగతం పలికిన సిబ్బంది

మద్నూర్(జుక్కల్) : మద్నూర్, డోంగ్లీ మండలాల్లోని జీపీలకు ప్రత్యేకాధికారులుగా మండలంలోని ఆయా శాఖలకు చెందిన అధికారులు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మద్నూర్, డోంగ్లీ మండలాల్లోని జీపీలకు ప్రత్యేకాధికారులు రాగా సిబ్బంది స్వాగతం పలికారు. మద్నూర్ మేజర్ జీపీకి ప్రత్యేకాధికారిగా పశువైద్యుడు బండి విజయ్, మేనూర్ జీపీకి ఎంపీడీవో రవీశ్వర్‌గౌడ్‌లు చార్జ్ తీసుకున్నారు.

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : నాగిరెడ్డిపేట మండలంలోని 25 జీపీలకు వివిధశాఖలకు చెందిన అధికారులు ప్రత్యేకాధికారులుగా బాధ్యతలు చేపట్టారు.

లింగంపేట(ఎల్లారెడ్డి): ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ లింగంపేట మండలంలోని 41 గ్రామ పంచాయితీలకు గురువారం ప్రత్యేక అధికారులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పలువురు ప్రత్యేకాధికారులుగా బాధ్యతులు స్వీకరించారు.

పిట్లం(జుక్కల్): మండల కేంద్రమైన పిట్లం జీపీకి ఎంపీడీవో వెంకటేశ్వర్లు గురువారం బాధ్యతలు చేపట్టారు. మండల పంచాయితీ అధికారి బ్రహ్మం రాంపూర్ జీపీకి ప్రత్యేక అధికారిగా వెళ్లారు. 22 జీపీల్లో ప్రత్యేకాధికారులు కొలువుదీరారు.

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండలంలోని 24 గ్రామ పంచాయతీలకు ప్రత్యేకాధికారులను నియమించినట్లు ఎంపీడీవో కొండ లక్ష్మి ప్రకటనలో తెలిపారు.



గోపాల్‌పేట జీపీలో..

అధికారులకు నియామక పత్రాలను అందజేశారు.

బిచ్కుంద(జుక్కల్) : మండలంలో ప్రత్యేక అధికారులు బాధ్యతలు తీసుకున్నారని ఎంపీడీవో ఆనంద్ తెలిపారు. మండలంలో 27 గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారులు బాధ్యతలు తీసుకున్నారు. ఏవైనా సమస్యలుంటే ఆయా జీపీల ప్రత్యేకాధికారులకు తెలియజేయాలని ఎంపీడీవో కోరారు.

నిజాంసాగర్(జుక్కల్): మండలంలోని 27 జీపీల్లో ప్రత్యేకాధికారులు బాధ్యతలు స్వీకరించారు. అచ్చంపేటకు నాగేశ్వర్ ఎంపీడీవో,ఆరేపల్లికి సాయులు ఐకేపీసీసీ, బంజపల్లికి బిక్షపతి తహశీల్దార్,బ్రహ్మణపల్లికి ఆంజయ్య గిర్దావర్ ఇలా మొత్తంగా 27మంది అధికారులు బాధ్యతలు చేపట్టారు.

భిక్కనూరు : జీపీల్లో కొత్తగా ప్రత్యేకాధికారులు బాధ్యతలు తీసుకున్నారు. ఈ మేరకు భిక్కనూరు గ్రామపంచాయతీ ప్రత్యేకాధికారిగా నియమితులైన ఎంపీడీవో అనంత్‌రావును భిక్కనూరు సర్పంచ్ తున్కి వేణు ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు సన్మానించారు. మండలం



అయిలాపూర్‌లో..

లోని 18 గ్రామాలకు ప్రత్యేకాధికారులను నియమించారు.

దోమకొండ : దోమకొండ ప్రత్యేకాధికారిగా ఎంపీడీవో చిన్నారెడ్డి, అంబారిపేటకు ఏవో పవన్‌కుమార్, అంచనూరుకు మిషన్ భగీరథ ఏఈ మీన, చింతమాన్‌పల్లికి డిప్యూటి తహశీల్దార్ రేఖ, గొట్టిముక్కులకు పంచాయితీ రాజ్ ఏఈ సురేందర్‌రెడ్డి, లింగుపల్లికి ఇరిగేషన్ ఏఈ బాలకృష్ణ, సంఘమేశ్వర్‌కు ఏంపీవో తిరుపతిరెడ్డి, షేర్‌బీబీపేటకు తహశీల్దార్ మాణిక్‌రావ్, సీతరాంపల్లికి మండల పరిషత్ సూపరింటెంట్ యుగేందర్‌లను నియమించగా వారు బాధ్యతలను చేపట్టారు.

కామారెడ్డి అర్బన్ : కామారెడ్డి మండలంలోని వివిధ గ్రామాలకు ప్రత్యేక అధికారులను నియమించినట్టు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్.శంకర్ తెలిపారు. మండలంలోని గర్గుల్‌కు పిఆర్ఎఈ కే.ఆదిత్యరెడ్డి, గూడెంకు ఎఈవో బాలకిషన్, ఇలా అన్ని గ్రామాలకు ప్రత్యేకాధికారులు నియామకమయ్యారన్నారు.



గున్కుల్ జీపీలో ఎంపీవో అబ్బాగౌడ్..



భిక్కనూరు జీపీ స్పెషలాఫీసర్‌గా ఎంపీడీవో..



దోమకొండ జీపీకి ప్రత్యేకాధికారిగా ఎంపీడీవో..

అభివృద్ధి చేస్తే అవినీతి అంటారా..?

మాచారెడ్డి : ఆలయాలను అభివృద్ధి చేస్తే అవినీతికి పాల్పడుతున్నానని అంటున్నారని మాచారెడ్డి ఎంపీపీ లోయపల్లి నర్సింగరావు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని గజ్యానాయక్ తండా చౌరస్తాలోని శ్రీ వీర హన్మాన్, వేంకటేశ్వర ఆలయ ప్రాంగణంలో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ గదుల వ్యవహారంలో ఎంపీపీ అవినీతికి పాల్పడ్డారని ఇటీవల కాంగ్రెస్ పార్టీ నేతలు ఆరోపించారు. ఈ మేరకు గురువారం ఆయన స్పందిస్తూ ఆలయ గదుల కేటాయింపు తీర్మానంపై పాలక వర్గంతో సర్పంచులు సంతకాలు చేశారన్నారు. కల్యాణ మండపంతో గదుల నిర్మాణం కోసం తాను సొంతంగా రూ.



మాట్లాడుతున్న ఎంపీపీ నర్సింగ్‌రావు

8.80 లక్షలు ఇచ్చినట్లు వివరించారు. తాను ఆలయ ఆస్తులు కాజేసే వాడినైతే చుక్కాపూర్ నర్సింహాస్వామి ఆలయానికి రూ.10 లక్షలు, ఎల్లంపేట, గజ్యా నాయక్ తండాలో జగదాంబ మాత ఆలయాలకు విరాళాలు ఎందుకిస్తానన్నారు. చౌరస్తాను ఇన్నేళ్లు ఎందుకు అభివృద్ధి చేయలేదని ప్రశ్నించారు.

టీచర్ల సేవలు మరువలేనివి



వండ్రికల్‌లో టీచర్‌ను సన్మానిస్తున్న ఎంఈవో

గాంధారి(ఎల్లారెడ్డి) : బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడిని గురువారం సన్మానించినట్లు ఎంఈవో సేవ్లా తెలిపారు. మండలంలో వండ్రికల్ ప్రాథమిక పాఠశాలలో పదేళ్లుగా విధులు నిర్వహించిన ఉపాధ్యాయుడు ఉప్పు వెంకటి ఇటీవలే బదిలీ అయ్యారని తెలిపారు. గ్రామంలో మంచి పేరు తెచ్చుకున్న



మాందాపూర్‌లో..

ఉపాధ్యాయుడిని సన్మానించినట్లు తెలిపారు.

బీబీపేట : రాష్ట్రస్థాయి మ్యాథ్స్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్‌లో మండలంలోని మాందాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి సాయిక్రిష్, గణిత టీచర్లు విజయానంద్, రామారావు, ప్రవీణ్‌లు ద్వితీయస్థాయి స్థానాన్ని సాధించడంతో గురువారం తోటి ఉపాధ్యాయ బృందం వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొంది.

అవినీతిని అంతం చేయాలి

కామారెడ్డి అర్బన్ : సమాచార హక్కు చట్టం ద్వారా సమాజంలో జవాబుదారీతనం పెంచాలని, అవినీతిని అంతం చేయాలని కామారెడ్డి ఫారెస్ట్ రేంజ్ అధికారి వి రమేష్ అన్నారు. గురువారం సమాచార హక్కు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా గ్రంథాలయంలో అవగాహన సమావేశం నిర్వహించగా ముఖ్యఅతిథిగా రేంజ్ అధికారి రమేష్ పాల్గొని మాట్లాడారు. ఆర్‌టీఐ కార్యకర్తలకు అభినందన పత్రాలు అందజేశారు. సమావేశంలో



మాట్లాడుతున్న ఫారెస్ట్ రేంజ్ అధికారి రమేశ్

ఆర్‌టీఐ రాష్ట్ర డైరెక్టర్ ఎంఏ సలీం, ప్రతినిధులు డాక్టర్ పుట్ట మల్లికార్జున్, న్యాయవాది క్యాతం సిద్దిరాములు, పి.నర్సయ్య, ఎస్.ప్రదీప్‌కుమార్, గంగయ్య, లింగం, జిల్లా గ్రంథాలయ కార్యదర్శి బుగ్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

షబ్బీర్‌అలీకి ఘన సన్మానం



భిక్కనూరు : ప్రభుత్వ సలహాదారుడిగా నియమితులైన తర్వాత షబ్బీర్ ఆలీ తొలిసారిగా కామారెడ్డి జిల్లాకు వస్తున్న సందర్భంగా కాంగ్రెస్ నేతలు కార్య కర్తలు గురువారం ఘన స్వాగతం పలికారు. కార్య క్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్‌రావు, రాష్ట్ర కార్యదర్శి ఇంద్రకరన్‌రెడ్డి, ఎంపీపీ గాలిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్యాల సుదర్శన్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీంరెడ్డి, నేతలు పసుల చింటు, ప్రవీన్, నర్సింలు, సాజీద్, జేపి, వెంకటిగౌడ్. గజ్జె సురేషు, లింబాద్రి, దయాకర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, మైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమాచారం..

నేడు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

భిక్కనూరు : మండల కేంద్రంలోని రైతువేదికలో ఈనెల 2న శుక్రవారం 22 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ శివప్రసాద్ తెలిపారు. ఎమ్మెల్యే కేటీఆర్ హాజరవుతారన్నారు.

నేడు ఫిజియోథెరపీ శిబిరం

బాన్సువాడ రూరల్ : మండల కేంద్రలోని భవిత సెంటర్‌లో శుక్రవారం శారీరక వికలాంగులైన విద్యార్థులకు ఫిజియోథెరపీ శిబిరం నిర్వహించనున్నట్లు సెంటర్ ఇన్‌చార్జి ఉపాధ్యాయుడు వసంత్ తెలిపారు. విద్యార్థి ఆధార్‌కార్డుతో పాటు తల్లిలేదా తండ్రితో కలిసి ఉన్న బ్యాంకు అకౌంట్ జిరాక్సులు వెంట తీసుకుని రావాలన్నారు.

4న నెమ్లికి పాదయాత్ర

మద్నూర్(జుక్కల్) : మద్నూర్ నుంచి నెమ్లి సాయి బాబా ఆలయానికి ఈనెల 4న ఆదివారం పాదయాత్ర ఉన్నట్లు మద్నూర్ సాయిబాబా ఆలయ కమిటీ అధ్యక్షుడు బోశివార్ ప్రకాశ్ పేర్కొన్నారు. ప్రతి ఏడాది ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. పాదయాత్ర చేయాలనుకునే భక్తులు ఉదయమే ఆలయానికి చేరుకోవాలన్నారు.

జీపీ పాలకవర్గాలకు సన్మానం



పిట్లం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్, సిబ్బందికి సన్మానం



చిన్నమల్లారెడ్డిలో..



గర్గుల్ జీపీలో..

సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో ఆయా నియోజకవర్గాల్లో గురువారం అధికారులు నాయకులు సర్పంచ్‌లను, జీపీ సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఇన్నేళ్ల గ్రామాల్లో వారు చేసిన అభివృద్ధిని, సేవలను కొనియాడారు. – సాక్షి నెట్‌వర్క్



సదాశివనగర్ మండల పరిషత్ కార్యాలయం వద్ద సర్పంచ్‌లను సన్మానిస్తున్న నాయకులు



అన్నాసాగర్ జీపీలో..



జుక్కల్ మండల పరిషత్ కార్యాలయం వద్ద..



నర్వ గ్రామంలో..



బిచ్కుందలోని వాజీద్‌నగర్‌లో..



నస్రుల్లాబాద్ సర్పంచ్‌ను సన్మానిస్తున్న నాయకులు



భిక్కనూరు సర్పంచ్ తున్కి వేణుకు సన్మానం



నాగిరెడ్డి పేటలోని పల్లెబోగుడతండాలో..



జంగంపల్లి సర్పంచ్ నర్సింలు యాదవ్‌ను..

పోలీసు అధికారులకు..





సదాశివనగర్, బాన్సువాడ రూరల్ సీఐలను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : సదాశివనగర్ సర్కిల్‌లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐ సంతోష్‌కుమార్‌ను గురువారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ మండలాధ్యక్షుడు, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు లింగాగౌడ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మద్దెల బాగయ్యలు సన్మానించారు. సదాశివనగర్, గాంధారి, తాడ్వాయి మండలాల ప్రజలకు ఉత్తమ సేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాంధారి మండల నాయకుడు పరమేశ్వర్, ఎస్సీ విభాగం మండల అధ్యక్షుడు కవీస్, ప్రధాన కార్యదర్శి జగ్గబాల్‌రాజు, పట్టణ అధ్యక్షుడు చిందం రాజన్న, భూపెల్లి గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడ : బాన్సువాడ రూరల్ సీఐగా గురువారం బాధ్యతలు చేపట్టిన సత్యనారాయణగౌడ్‌ను బీర్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్మానించారు. రూరల్ సీఐగా బదిలీ అయిన మురళి స్థానంలో కొత్తగా వచ్చిన సత్యనారాయణ గౌడ్‌ను సన్మానించారు. సీఐని సన్మానించిన వారిలో బీర్కూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బోయిని శంకర్, కమలాకర్‌రెడ్డి, కాంత్‌రెడ్డి, ఇక్బాల్, గంగాధర్, శ్రీనివాస్ తదితరులున్నారు.

బీబీపేట : వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని బీబీపేట ఎస్సై అనిల్ పేర్కొన్నారు. జనవరిలో ధృవపత్రాలు లేని 322 వాహనాలకు, హెల్మెట్ లేని 520 వాహనాలకు, సరైన నంబర్ ప్లేట్ లేని 63 వాహనాలకు చలానాలు విధించామన్నారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడిపిన 24 మందిని కోర్టుకు పంపామన్నారు. బహిరంగంగా మద్య సేవించిన 29 మందిపై ఐపీసీ 510 ప్రకారం కేసు నమోదు చేసి కోర్టుకి పంపించామన్నారు.

అవినీతి రహిత పాలనే లక్ష్యం

కామారెడ్డి టౌన్ : అవినీతిరహిత పారదర్శకమైన పాలన అందించడమే ప్రభుత్వ ధ్యేయమని, ఇందుకు అధికారులు పూర్తిగా సహకరించాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ శాఖల ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ కోరారు. ప్రభుత్వ సలహాదారుగా పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం గురువారం జిల్లా అధికారులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. అధికారుల సంక్షేమ సంఘం ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆయన ఆవిష్కరించారు. జిల్లా అధికారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజారామ్, ఆర్డీవో శ్రీనివాస్



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న షబ్బీర్ అలీ

రెడ్డి, జెడ్పి సీఈఓ సాయ గౌడ్, జిల్లా అధికారులు, దయానంద్, సతీష్ యాదవ్, మురళి, శ్రీనివాస్, లాలు నాయక్, వరదా రెడ్డి, సింహ రావు, సురేందర్ కుమార్, భాగ్యలక్ష్మి, శాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

బాధిత కుటుంబానికి పరామర్శ

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండలంలోని నందివాడలో గురువారం బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ పరామర్శించారు. గ్రామానికి చెందిన ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు బక్కరాజు తండ్రి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, నాయకులు శివాజీరావు, రాజాగౌడ్ తదితరులున్నారు.

సదాశివనగర్‌లోని లింగంపల్లిలో..

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండలంలోని లింగంపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ గుండెల్లి సాయిలు తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ హాజరై సర్పంచ్‌ను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కమిలి నర్సింలు, మాజీ జడ్పీటీసీ రాజేశ్వర్ రావు, మండల రైతుబంధు అధ్యక్షుడు భూంరెడ్డి, విండో చైర్మన్ సదాశివరెడ్డి, సదాశివనగర్ సర్పంచ్ బద్దం శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ వంకాయల రవి తదితరులు పాల్గొన్నారు.

గాంధారిలోని రాంలక్ష్మణ్‌పల్లిలో..

గాంధారి(ఎల్లారెడ్డి) : మండలంలోని రాంలక్ష్మణ్‌పల్లి గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సిద్ధు తల్లి ఇటీవలే మరణించగా ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ గురువారం గ్రామాన్ని సందర్శించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.మాజీ జెడ్పీటీసీ సభ్యుడు తానాజీరావు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వజీర్ శివాజీరావు ఉన్నారు.

సాయిబాబా ఆలయంలో అన్నదానం

మద్నూర్(జుక్కల్) : మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో గురువారం భక్తులకు అన్నదానం నిర్వహించారు. అర్చకులు ఆలయంలో పూజలు, హారతులు నిర్వహించారు.

అంగన్‌వాడీ కేంద్రానికి ఫ్యాన్ వితరణ

రాజంపేట : ఎస్ఆర్‌బి బల్ల ఆంజనేయులు బర్త్‌డే సందర్భంగా రాజంపేట మండల కేంద్రానికి చెందిన పిట్ల సింహం, పందుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో గ్రామంలోని అంగాన్వాడీ కేంద్రం–1కి ఫ్యాన్, పిల్లలకు పలకలు, పండ్లు అందజేశారు.

పెద్దకొడప్‌గల్‌లో పరీక్ష కేంద్రం

పెద్దకొడప్‌గల్(జుక్కల్) : పెద్దకొడప్‌గల్‌లోనే పరీక్ష కేంద్రం ఉంటుందని పరీక్ష నిర్వహణ చీఫ్ సూపరింటెండెంట్ మీనాక్షి తెలిపారు. సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ సీవో ఈ కళాశాలలో ప్రవేశానికి ఈనెల 4న నిర్వహించే పరీక్ష కేంద్రాన్ని పెద్దకొడప్‌గల్‌లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హాల్ టికెట్లలో మాత్రం చిన్నతక్కడ్‌పల్లి అని ఉంటుందన్నారు.

బోరు పనులు ప్రారంభం

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలో గురువారం ఎంపీ నిధులతో బోరు పనులను ప్రారంభించినట్లు సర్పంచ్ బద్దం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని గోసంగి కాలనీ, పాత పోస్టాఫీస్ వద్ద బోరు పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. మాజీ ఎంపీపీ బంజ విజయ శివకుమార్, ఉప సర్పంచ్ వంకాయల రవి, మాజీ ఉప సర్పంచ్ దాకయ్య, వార్డు సభ్యులు సంతోష్‌రెడ్డి, సాయిలు తదితరులున్నారు.

మహిళా సంఘ భవనం..

కామారెడ్డి రూరల్ : మండలంలోని గర్గుల్‌లో మాజీ సర్పంచ్ చింతల రవితేజగౌడ్ గురువారం గ్రామ మహిళ సంఘ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భవనంలోని కుర్చీలకు రూ. 10 వేల కుర్చీలు, రూ.5 వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళ సంఘం ప్రతినిధులు, సీసీ అంజాగౌడ్, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.